వెల్దుర్తి: విద్యార్థులకు హాల్‌టికెట్, పరీక్ష ప్యాడ్లను అందజేస్తున్న డీఈవో రాధాకిషన్

భవిష్యత్‌కు 'పది' తొలిమెట్టు

జిల్లా విద్యాధికారి రాధాకిషన్

వెల్దుర్తి, మార్చి 13 : ఉజ్వల భవిష్యత్‌కు పదో తరగతి తొలిమెట్టు అని, వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా విద్యాధికారి రాధాకిషన్ అన్నారు. మాసాయిపేట మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను బుధవారం డీఈవో సందర్శించారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులకు హాల్‌టికెట్లతోపాటు పరీక్ష ప్యాడ్లను అందజేశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. పదో తరగతిలో 10 జీపీఏ సాధిస్తే ట్రిపుల్‌ఐటీలో అడ్మిషన్ సాధించవచ్చన్నారు. త్వరలో పరీక్షలు ప్రారంభం కానున్నాయని, పరీక్షల మధ్యలో సెలవులు వస్తున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. డీఈవో వెంట ఎంపీటీసీ కృష్ణారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ నాగరాజు, హెచ్‌ఎం ముంతాజ్‌అలీ, ఉపాధ్యాయులు ఉన్నారు.

వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యం

చిన్నశంకరంపేట, మార్చి 13 : పదో తరగతి వార్షిక పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాధికారి రాధాకిషన్ సూచించారు. చిన్నశంకరంపేట మండలం సూరారంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీఈవో హాజరై మాట్లాడారు. పరీక్షల సమయం దగ్గర పడిన తరుణంలో చదువులో వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రణాళిక ప్రకారం చదువుకుంటే సబ్జెక్టులపై పట్టు వస్తుందని తెలిపారు. ప్రధానోపాధ్యాయుడు సాయిరెడ్డి మాట్లాడుతూ... ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధుల సహకారంతో పాఠశాలను అభివృద్ధి చేశామని, తరగతి గదులు కొరత ఉన్నప్పటికీ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు తీసుకున్నామన్నారు. పాఠశాల భవనం శిథిలావస్థకు చేరిందని, వచ్చే విద్యా సంవత్సరంలోపు నూతన భవనం నిర్మించేలా చర్యలు తీసుకోవాలని డీఈవోను కోరారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుదర్శన్, మాజీ సర్పంచ్ నీరజ, తూప్రాన్ మండల నోడల్ అధికారి సత్యనారాయణ, జిల్లా క్రీడా సమాఖ్య ఆర్గనైజింగ్ కార్యదర్శి రమేశ్, వివిధ హెచ్‌ఎంలు శివప్రసాద్, వినోద్, కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు వెంకయ్య, రమేశ్ మనీశ్ రెడ్డి, జయశ్రీ, ఆసిఫ్, విద్యాసాగర్, రూపేందర్ పాల్గొన్నారు.

రైతుల కోసమే సహకార సంఘం



పేరూరులో భూమిపూజ చేస్తున్న మెదక్ పీఏసీఎస్ చైర్మన్ హన్మంత్‌రెడ్డి

మెదక్ రూరల్, మార్చి 13: రైతుల కోసమే వ్యవసాయ సహకార సంఘం పని చేస్తున్నదని మెదక్ పీఏసీఎస్ చైర్మన్ హన్మంత్‌రెడ్డి అన్నారు. బుధవారం మెదక్ మండలం పేరూరులో వ్యవసాయ సహకార సంఘం గోదాము, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు శంకర్, మాజీ సర్పంచ్ జానకీరాంరెడ్డి, మా జీ ఉపసర్పంచ్ ఏగోండ, రాంచందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నగేశ్, శాఖయ్య, సాయిలు, దేవయ్య, రాములు, అనిల్, బీరయ్య, డైరెక్టర్లు పాల్గొన్నారు.

- ప్రతిభకు వేదిక.. 'యువిక'
- ఇస్రో ఆధ్వర్యంలో యువ విజ్ఞాన కార్యక్రమం - 2024
- భావిభారత శాస్త్రవేత్తల తయారీకి చక్కని అవకాశం
- 20లోగా దరఖాస్తులకు అవకాశం
- 9 తరగతి విద్యార్థులు అర్హులు

అంతరిక్షాన్ని పరిశోధిద్దాం

దరఖాస్తు విధానం ఇలా..

మెదక్ మున్సిపాలిటీ, మార్చి 13: అంతరిక్షం గురించి తెలుసుకోవాలనే ఆసక్తి అందరిలోనూ ఉంటుంది. విద్యార్థి దశ నుంచే ప్రత్యేక శిక్షణ ఇచ్చి చిన్నారుల ఆలోచనలకు మెరుగులు దిద్దితే వారు భావి శాస్త్రవేత్తలుగా ఎదుగుతారు. ఈ విషయాన్ని గుర్తించి ఇస్రో(అంతరిక్ష పరిశోధన సంస్థ) ఓ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిం ది. అబ్దుల్ కలాం స్ఫూర్తితో 2019 నుంచి యువ విజ్ఞాన్(యువిక) కార్యక్రమం రూ పొందించింది. అంతరిక్ష కేంద్రంలో జరిగే ప్రయోగాలు, పరిశోధనల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించాలని నిర్ణయించింది. ఈ మేరకు విద్యార్థులనుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నది. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నది.

ఆసక్తి ఉన్న తొమ్మిదో తరగతి విద్యార్థులు దరఖాస్తును నాలుగు దశల్లో పూర్తి చేయాల్సి ఉంటుంది. www.isro.gov.in వెబ్‌సైట్‌లో యువిక అప్లికేషన్‌ను ఈ-మెయిల్ ఐడీతో లాగిన్ అవ్వాలి. నమోదు చేసిన 48 గంటల్లో ఇస్రో ఏర్పాటు చేసే ఆన్‌లైన్ క్విజ్‌లో పాల్గొనాలి. తర్వాత విద్యార్థి తన పూర్తి వివరాలు పొందుపరచాల్సి ఉంటుంది. 8వ తరగతిలో ఉత్తమ ప్రతిభ చాటాలి. గ్రామీణ ప్రాంత విద్యార్థులు 15 శాతం ప్రతిభ చూపాలి. జిల్లాస్థాయి వ్యాసరచన, ఉపన్యాస, క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన ధ్రువపత్రాలను అప్‌లోడ్ చేయాలి. దరఖాస్తులను పరిశీలించి ఏప్రిల్ 20న అర్హుల జాబితా ప్రకటిస్తారు. ఎన్‌సీసీ, స్కౌట్‌లో సభ్య త్వం ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది.

ఎంపిక వివరాలు..

శిక్షణ కాలంలో విద్యార్థులకు వసతి, భో జనంతోపాటు రవాణా చార్జీలు ఇస్తారు. ఫిబ్రవరి 20 నుంచి మార్చి 20వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించి, 28న మొదటి జాబి తా, ఏప్రిల్ 4న రెండో జాబితా ప్రకటిస్తారు. మే 12న ఇస్రో కేంద్రాల వద్ద రిపోర్టు చేయా లి. మే 13 నుంచి 24 వరకు శిక్షణ ఇస్తారు. దేశవ్యాప్తంగా ప్రతిభ చాటిన 150 ఎంపికైన విద్యార్థులతోపాటు కుటుంబ సభ్యుల్లో ఒకరికి అంతరిక్ష కేంద్రాలకు రావడానికి అవకాశం కల్పిస్తారు. ఇస్రోకు చెందిన హైదరాబా ద్, అహ్మదాబాద్, బెంగళూరు, షిల్లాంగ్, తిరువనంతపురం, శ్రీహరికోట కేంద్రాల్లో శిబిరాలు నిర్వహిస్తారు. శిక్షణ అనంతరం శ్రీహరికోటలోని సతీశ్‌ధావన్ స్పేస్ కేంద్రం లో శాస్త్రవేత్తలతో ముఖాముఖి, చర్చావేదిక, ప్రయోగశాల సందర్శన. అంతరిక్ష శాస్త్రం, రాకెట్ ప్రయోగాలకు సంబంధించి అంశాలపై ప్రాథమిక అవగాహన కల్పిస్తారు.

సద్వినియోగం చేసుకోవాలి

శాస్త్రవేత్తలుగా ఎదగాలనే ఆసక్తి ఉన్నవారికి యువిక శిక్షణ మంచి అవకాశం. శాస్త్రీయ అవగాహన, అంతరిక్ష పరిశోధన రంగాలపై ఈ శిక్షణ దోహదపడనుంది. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకునేలా ఆయా పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులు ప్రోత్సహించాలి.

- రాజిరెడ్డి, జిల్లా సైన్స్ అధికారి

మెదక్ జిల్లా కేంద్ర దవాఖానలో ల్యాబ్ టెక్నీషియన్లతో వైద్యులు

ల్యాబ్ టెక్నీషియన్లతో రోగ నిర్ధారణ

మెదక్, మార్చి 13 (నమస్తే తెలంగాణ) : మెదక్ జిల్లా దవాఖానలో ల్యాబ్ టెక్నీషియన్ డే వేడుకలు జిల్లా దవాఖానల సమన్వయకర్త, సాత్వి చారిటీ సంస్థ అధ్యక్షుడు పి.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ల్యాబ్ టెక్నీషియన్ ఉద్యోగులు నిబద్ధతతో పని చేసి రోగులకు కచ్చితమైన వైద్యం అందేలా కృషి చేయాలని సూచించారు. యువతకు ఉపాధితోపాటు ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని ల్యాబ్ టెక్నీషియన్ కళాశాలను 2002లో ఏర్పాటు చేశామన్నారు. సాత్వి ట్రస్ట్ అధ్యర్యంలో ప్రభుత్వ, ప్రైవేట్ ల్యాబ్ టెక్నీషియన్లను సన్మానించారు. కార్యక్రమంలో సీనియర్ వెద్యుడు శివదయాళ్, వెద్యులు కిరణ్‌కుమార్‌రెడ్డి, శర్మిల, పాథలోజిస్ట్ ప్రియదర్శిని, టీహబ్ మేనేజర్ ప్రజ్ఞ, ప్రభుత్వ, ప్రైవేట్ ల్యాబ్ టెక్నీషియన్లు పాల్గొన్నారు.

ఘనంగా మొల్లమాంబ జయంతి



మెదక్: మొల్లమాంబ జయంతిని నిర్వహిస్తున్న ఉద్యోగులు, తదితరులు

మెదక్, మార్చి 13 (నమస్తే తెలంగాణ): వృత్తి ప్రమాదంలో చనిపోయిన వారికి ప్రమాదబీమా సౌకర్యం కల్పించాలని కుమ్మరి ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు సంతోష్‌కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం మొల్లమాంబ జయంతిని కుమ్మర ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మా ఇంటి ఆడపడుచు మొల్లమాంబ విగ్రహాన్ని మెదక్ పట్టణంలో ఏర్పాటు చేయాలన్నారు. కుమ్మరి సంఘం భవన నిర్మాణానికి స్థలం ఇవ్వాలని, కుమ్మర వృత్తిలో నైపుణ్య శిక్షణ ఇప్పించాలని, నిరుద్యోగులకు బ్యాంకు రుణాలు ఇప్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వృద్ధులకు పింఛన్లు ఇప్పించాలని కోరారు. కార్యక్రమంలో కుమ్మరి ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అంజయ్య, కార్యదర్శి రాములు, కోశాధికారి సత్యనారాయణ, మహిళా అధ్యక్షులు అనురాధ, అనిత, మానస, కార్యవర్గ సభ్యులు సిద్దిరాములు, శ్యామ్, నర్సిం హులు, తిరుపతి, ఆంజనేయులు, చిరంజీవి మహంత్ పాల్గొన్నారు.

వెల్దుర్తిలో..

వెల్దుర్తి, మార్చి 13 : కవయిత్రి మొల్ల మాంబ 584వ జయంతి వేడుకలను బుధవారం వెల్దుర్తి మండలకేంద్రంలో కుమ్మరి సంఘం నిర్వహించారు. ఈ సందర్భంగా కుమ్మరి సంఘం నాయకులు మాట్లాడుతూ.. మొల్లమాంబను ఆదర్శంగా తీసుకుని కుమ్మరులు అన్నిరంగాల్లో రాణించాలన్నారు. ప్రభుత్వం కుమ్మర కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రాములు, శ్రీను, ముకుందం, రమేశ్, రఘు, మహేశ్, శ్రీకాంత్, వెంకటేశ్, నరేశ్ పాల్గొన్నారు.

వెల్దుర: మొల్లమాంబ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కుమ్మరి సంఘం నాయకులు

ముగిసిన ఇంటర్ ఫస్టియర్ పరీక్షలు

మెదక్ మున్సిపాలిటీ, మార్చి 13 : జిల్లాలో బుధవారం ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్షలు సజావుగా ముగిశాయి. జిల్లా వ్యాప్తంగా 30 పరీక్ష కేంద్రాల్లో 7,285 మంది విద్యార్థులకు 6,834 మంది హాజరు కాగా, 451మంది గైర్హాజరైనట్లు జిల్లా ఇంటర్ నోడల్ అధికారి సత్యనారాయణ తెలిపారు. జనరల్‌లో 6,943 మందికి 6,516 మంది హాజరు కాగా, 427మంది గైర్హాజరయ్యారు. ఒకేషనల్‌లో 342 మందికి 318 మంది హాజరు కాగా, 24 మంది గైర్హాజరైనట్లు వివరించారు. జిల్లా వ్యాప్తంగా విద్యార్థుల హాజరు 94 శాతంగా నమోదైనట్లు తెలిపారు.

రైలు కిందపడి యువకుడు ఆత్మహత్య

ప్రవీణ్(ఫైల్)

రామాయంపేట రూరల్, మార్చి13 : ఇంటి నుంచి వెళ్లిన యువకుడు రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న ఘటన రామాయంపేట మండలంలోని అక్కన్నపేట – బిక్కనూరు రైల్వేస్టేషన్ మధ్యలో జరిగింది. మృతుడు రామాయంపేట మండలం తొనిగండ్ల గ్రామానికి చెందిన పుర్ర ప్రవీణ్(26)గా గుర్తించినట్లు కామారెడ్డి రైల్వే ఎస్సై తావునాయక్ తెలిపారు. మంగళవారం రాత్రి సుమారు 11 నుంచి 12 గంటల ప్రాంతంలో ఈ ఘటన జరిగిన్నట్లు పేర్కొన్నారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని, మృతదేహాన్ని కామారెడ్డి ప్రభుత్వ దవాఖాన మార్చురీకి తరలించారు.

గురుకుల ప్రవేశాలకు దరఖాస్తుల గడువు పెంపు

రామాయంపేట, మార్చి 13 : గురుకుల పాఠశాలలో దరఖాస్తుల గడువును ప్రభుత్వం ఈ నెల 23వ తేదీ వరకు పెంచినట్లు రామాయంపేట గురుకుల ప్రిన్సిపాల్ సరళాదేవి తెలిపారు. బుధవారం పాఠశాలలో మాట్లాడుతూ... ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈ నెల 23లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. 6, 7, 8వ తరగతుల్లో చేరనున్న విద్యార్థులకు ఏప్రిల్ 21న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామన్నారు. అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

మాట్లాడుతున్న ఎంఈవో నీలకంఠం

విద్యార్థులు ధైర్యంతో ముందుకు వెళ్లాలి

పాపన్నపేట, మార్చి 13 : విద్యార్థులు జీవితంలో ధైర్యంతో ముందుకు వెళ్లాలని మండల విద్యాధికారి నీలకంఠం సూచించారు. మండలంలోని కుర్తివాడ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ.. విద్యార్థులు బాగా చదువుకొని తల్లిదండ్రులు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో కుర్తివాడ, పాపన్నపేట పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రావు, మహేశ్వర్, టీచర్లు అంజాగౌడ్, మెహ్యూ, శివలింగం, శ్యామ్, లోక్యా, శివకుమార్, నరేందర్, భూలి బాయి, మనోహర్, స్వప్న పాల్గొన్నారు.

నేడు కొమురవెల్లి మల్లన్న హుండీల లెక్కింపు

చేర్యాల, మార్చి 13: కొమురవెల్లి మల్లికార్జునస్వామి ఆలయంలో గురువారం హుండీల లెక్కించనున్నట్లు ఆలయ ఈవో బాలాజీ, పునరుద్ధరణ కమిటీ చైర్మన్ పర్వాటకం లక్ష్మారెడ్డి తెలిపారు. బుధవారం ఆలయంలో వారు మాట్లాడారు. స్వామి వారి బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్న తరుణంలో భక్తులు వేసిన కానుకలతో ఎప్పటి కప్పుడు హుండీలు నిండిపోతుండడంతో లెక్కింపులు జరుపుతున్నట్లు తెలిపారు. ఆలయ అధికారులు, సిబ్బంది, పునరుద్ధరణ కమిటీ, పోలీస్, బ్యాంకు సిబ్బంది సకాలంలో హాజరుకావాలని కోరారు.

నిధులు వాడుకున్న మాజీ ఎమ్మెల్యే

చేర్యాల, మార్చి 13 : ప్రభుత్వ నిధులను మాజీ ఎమ్మెల్యే, జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సొంత వెంచర్‌లో రోడ్లకు వాడుకుంటున్నాడని ఆలిండియా ఫార్వర్డ్ బ్యాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి అందే బీరన్న ఆరోపించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ చేర్యాల మున్సిపాలిటీలో మొత్తం 12 వార్డులు, 20 వేల జనాభాకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన నిధులను సొంత వెంచర్‌లో రోడ్లకు ఉపయోగించడం బాధాకరమన్నారు. కొమ్మూరి వ్యక్తిగత అహంభావంతో ప్రజలను దూషిస్తూ ప్రతిపక్షాలపై ఇష్టారాజ్యాంగా నోటికి వచ్చినట్లు మాట్లాడటం మంచి పద్ధతి కాదన్నారు. ప్రభుత్వ నిధులను సొంతంగా వాడుకున్న వ్యక్తిపై అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

సీసీరోడ్ల పనులు ప్రారంభం

నత్నాయిపల్లిలో సీసీరోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ జ్యోతీసురేశ్‌నాయక్

నర్సాపూర్, మార్చి 13: మండలంలోని కొండాపూర్, నత్నాయిపల్లి, మూసాపేట్, నాగులపల్లి, ఇబ్రహీంబాద్ గ్రామాల్లో ఉపాధి నిధులతో చేపట్టిన సీసీరోడ్డు పనులను బుధవారం ఎంపీపీ జ్యోతీసురేశ్‌నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి అందరూ సహకరించాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి రాజిరెడ్డి, మండలాధ్యక్షుడు మల్లేశ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్‌కుమార్, ఎంపీటీసీ ఆంజనేయులుగౌడ్, నాయకులు సందీప్, మణిదీప్ పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో వసతులు కల్పించాలి

నర్సాపూర్, మార్చి 13 : పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రతి పోలింగ్ కేంద్రంలో కనీస సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి ఆదేశించారు. బుధవారం నర్సాపూర్‌లోని ఆర్డీవో కార్యాలయంలో తహసీల్దార్లు, సీఐ, ఎస్సైలు, మున్సిపల్ కమిషనర్లతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల సంఘం అమలు చేయనున్న నిబంధనలను ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి వివరించారు. పార్లమెంట్ ఎన్నికల ప్రకటన వచ్చిన వెంటనే ప్రతి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి, కావాల్సిన వసతులు కల్పించాలని సూచించారు. సమావేశంలో సీఐ జాన్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ జైత్‌రాం నాయక్, ఎస్సైలు, తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల్లో నిర్లక్ష్యం వద్దు

పాపన్నపేటలో ఉపాధి హామీ పనులపై ప్రజాదర్బార్

పాపన్నపేట, మార్చి 13 : ఉపాధి హామీ పనుల్లో నిర్లక్ష్యం వహించవద్దని అదనపు డీఆర్డీవో విరోజా అన్నారు. బుధవారం పాపన్నపేటలో ఉపాధిహామీ పనులపై సామాజిక ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో 2022-23లో చేపట్టిన పనులను పరిశీలించారు. రూ.3.31 కోట్లు మంజూరైతే కూలీలకు రూ.3.10 కోట్లు, వస్తు సామగ్రికి రూ.21.60 లక్షలు వెచ్చించారు. వివిధ పనుల్లో దుర్వినియోగమైన రూ.64.352 రికవరీ చేయడంతోపాటు సిబ్బందిపై రూ.27వేలను జరిమానా విధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అదనపు డీఆర్డీవో మాట్లాడుతూ.. నిధుల దుర్వినియోగాన్ని అరికట్టడానికి సామాజిక తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. అక్రమాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా విజిలెన్స్ అధికారి శ్రీహరి, క్వాలిటీ కంట్రోలర్ అధికారి రమాకాంత్, అంబుడ్స్ మెన్ ప్రభాకర్, అసిస్టెంట్ విజిలెన్స్ అధికారి సంపత్, ఎంపీవో లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న బ్రాహ్మణపల్లి రైతులు

కాళేశ్వరం కాలువ నిర్మాణాన్ని నిలిపివేయాలి

నర్సాపూర్, మార్చి 13 : మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామం మీదుగా వెళ్తున్న కాళేశ్వరం కాలువ నిర్మాణాన్ని రద్దు చేయాలని బుధవారం ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డికి బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన రైతులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్ట్ నుంచి కొండపోచమ్మ సాగర్, సంగారెడ్డి కాలువ -2 నిర్మాణాన్ని రద్దు చేయాలన్నారు. కాలువల నిర్మాణంతో విలువైన పంట భూములు కోల్పోయి, రైతులు రోడ్డున పడతారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ జ్యోతీసురేశ్‌నాయక్, ఎంపీటీసీ ఆంజనేయులుగౌడ్, రైతులు కొండల్, రామకృష్ణ, గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాబ్ కార్డు ఉంటే వంద రోజుల పని

నిజాంపేట గడీం చెరువులో ఉపాధి పనులను పరిశీలిస్తున్న ఏపీవో శ్రీనివాస్

నిజాంపేట, మార్చి 13 : మండలంలోని వివిధ గ్రామాల్లో ఉపాధి పనులు జోరుగా కొనసాగుతున్నాయి. నిజాంపేటలోని గడీం చెరువులో సుమారు 120 మంది కూలీలు ఉపాధి పనులు చేస్తున్నారు. బుధవారం పనులను ఏపీవో శ్రీనివాస్ పరిశీలించి, కూలీలతో మాట్లాడారు. జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి 100 రోజుల పని కల్పిస్తామని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారమే కూలీలకు డబ్బులు చెల్లిస్తామన్నారు. ఆయన వెంటన ఫీల్డ్ అసిస్టెంట్ తిరుమల్, తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ ఎన్నికల హామీని నెరవేర్చాలి

నర్సాపూర్, మార్చి 13 : కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా 57 ఎస్సీ ఉప కులాలకు ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని హోలియదాసరి సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు శాఖమూరి యాదగిరి డిమాండ్ చేశారు. బుధవారం నర్సాపూర్ పట్టణంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా మాల, మాదిగలతోపాటు ఉప కులాలకు మూడు ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేలేదన్నారు. కేవలం మాదిగ, మాలతోపాటు ఉప కులాలకు రెండు కార్పొరేషన్లు ప్రకటించి, మిగిలిన 57 ఎస్సీ ఉపకులాలకు ఏర్పాటు చేయలేదన్నారు. ఎస్సీ ఉపకులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి, నిధులు కేటాయించాలని కోరారు.

మహిళల అభివృద్ధితోనే దేశ ప్రగతి

అదనపు కలెక్టర్ రమేశ్

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రమేశ్

మెదక్ రూరల్, మార్చి 13 : మహిళల అభివృద్ధితోనే దేశపురోగతి సాధ్యమని అదనపు కలెక్టర్ రమేశ్ అన్నారు. కలెక్టరేట్‌లో మహిళాశిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో బుధవారం మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా అదనపు కలెక్టర్ రమేశ్, అడిషనల్ ఎస్పీ మహేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏటా మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహిస్తారని, అనివార్య కారణాలతో ఆలస్యంగా నిర్వహించామన్నారు. మహిళలు ఆర్థికం, విద్య, ఉన్నత విద్య, క్రీడల తదితర రంగాల్లో రాణించాలని సూచించారు. పారిశ్రామికవేత్తలుగా ఎదగాలన్నారు. మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. వేధింపులకు గురైన మహిళలకు సఖీ, భరోసా కేంద్రాలు అండగా ఉంటాయని తెలిపారు. అపదలో ఉంటే 181, 100 నంబర్లకు సమాచారం ఇవ్వాలని, బాధితులను రక్షించడానికి షీటీమ్స్ పని చేస్తాయన్నారు. వివిధ రంగాల్లో ఉత్తమ సేవలు అందించిన మహిళలను సన్మానించారు. కార్యక్రమంలో మహిళాశిశు సంక్షేమ అధికారి బ్రహ్మాజీ, డీఆర్వో పద్మ శ్రీ, డిప్యూటీ డీఎంహెచ్‌వో విజయనిర్మల, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నరేందర్, ఆర్టీసీ డీఎం సుధ, ఎస్సీ సంక్షేమాధికారి విజయ లక్ష్మి, జిల్లా సహకార అధికారి కరుణ, మోప్మా పీడీ ఇందిర, ఇమ్యూనైజేషన్ అధికారులు మాధురి, పద్మలత, అంగన్‌వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు జ్ఞాపికలు అందజేస్తున్న అదనపు కలెక్టర్ రమేశ్, అధికారులు

'కస్తూర్బా' పాఠశాలలో నారీశక్తి పోటీలు

రన్నింగ్ చేస్తున్న విద్యార్థినులు

రామాయంపేట, మార్చి 13: అడపిల్లలు బాగా చదివి ఉన్నత స్థితికి చేరుకోవాలని తహసీల్దార్ రజినీకుమారి పిలుపిని చ్చారు. బుధవారం రామాయంపేటలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో 8, 9 తరగతుల విద్యార్థినులకు నారీశక్తి కార్యక్రమంలో భాగంగా రన్నింగ్, ఉపన్యాస పోటీలు నిర్వహించా రు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. ఆడపిల్లలు ఉన్నతస్థాయికి ఎదిగితే తల్లితండ్రులకు ఎంతో గౌరవం దక్కుతుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనురాధ, సూపర్‌వైజర్లు సుజన, జయంతి, టీచర్లు పద్మ, శోభ, భాగ్య, రేణుక పాల్గొన్నారు.

ఆర్టీసీ కండక్టర్‌కు అస్వస్థత

బస్సులోనే దవాఖానకు తీసుకెళ్లిన డ్రైవర్

రామాయంపేట, మార్చి 13 : అసలే వేసవి కాలం.. అధిక సంఖ్యలో ప్రయాణికులు.. తీవ్రమైన ఉక్కపోతతో బస్సులోనే కండక్టర్ తీవ్ర అస్వస్థతకు గురైన ఘటన రామాయంపేట బస్టాండ్‌లో జరిగింది. కంట్రోలర్ బాబూసింగ్, డ్రైవర్ ప్రనీల్ తెలిపిన వివరాలు.. మెదక్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు మెదక్ నుంచి రామాయంపేట బస్టాండ్‌కు వచ్చింది. తిరిగి ప్రయాణికులను ఎక్కించుకుని మెదక్‌కు వెళ్లడానికి బయలు దేరింది. ఈ క్రమంలో కండక్టర్ అనిత టికెట్లను పంపిణీ చేస్తుండగా చాతిలో నొప్పి వస్తుందంటూ డ్రైవర్‌కు చెప్పి, కూప్పకూలింది. డ్రైవర్ ప్రనీల్ వెంటనే బస్టాండ్‌లో ఉన్న కంట్రోలర్ బాబూసింగ్‌కు సమాచారం ఇచ్చాడు. బస్సులో ఉన్న ప్రయాణికులను అక్కడే దింపి, బస్సులోనే కండక్టర్ అనితను రామాయంపేట ప్రభుత్వ దవాఖానకు తీసుకెళ్లారు. వైద్యులు కండక్టర్‌కు చికిత్స ప్రారంభించడంలో అనిత కోలుకున్నది. బస్సులో రద్దీ అధికంగా ఉండడంతో ఊపిరి ఆడక కండక్టర్ అనిత అస్వస్థతకు గురైనట్లు ప